ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 10.08.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మంచిర్యాల జిల్లా సోమనపల్లిలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను త్వరలో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.
2. రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నట్టు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.
3. కృష్ణా నదిలో వరద ఉధృతి పెరగడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు.
4. తెలంగాణలో పలు జిల్లాల్లో ఇవాళ భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది.

----------------------

**సింగరేణి - మంత్రి వివేక్...**

మంచిర్యాల జిల్లా సోమనపల్లిలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సింగరేణిలో కొత్తగనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కూడా మంత్రి తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఈ రోజు విలేకరుల సమావేశంలో

మంత్రి మాట్లాడారు.  సింగరేణిలో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని తీర్మానించినట్లు ఆయ చెప్పారు. సింగరేణిలో మరో 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి వెల్లడించారు.

**సౌండ్ బైట్...మంత్రి వివేక్ వెంకటస్వామి**

**పీటీసీ – మంచిర్యాల**

-----------------------

**DE WARM TABLETS (H)**

రాష్ట్ర వ్యాప్తంగా  రేపటి నుంచి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నట్టు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

1 నుంచి 19 సంవత్సరాల వయసున్న వారందరికీ ఈ మాత్రలు వేయించాలని మంత్రి  సూచించారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చిన్నారుల పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్త హీనతను అధిగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడతాయని మంత్రి వివరించారు.  ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని  ఆయన సూచించారు.

**PN**

----------------------

**సాగర్  క్రస్ట్ గేట్లు**

కృష్ణా నదిలో వరద ఉధృతి పెరగడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి దాదాపు 60 వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండడంతో నాగార్జున సాగర్ గరిష్ఠ మట్టం

590 అడుగులకు చేరింది. దీంతో  వస్తున్న వరద నీటికి అనుగుణంగా అంతే సమానమైన నీటిని క్రస్ట్ గేట్ల ద్వారా, విద్యుత్ ఉత్పత్తి తోపాటు కుడి ఎడమ కాలువలకు సాగు నీటిని విడుదల చేయడం ద్వారా బయటకు వదులు తున్నారు. సాగర్ లో నీటి విడుదల చేస్తుండటం తో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు తరలి రావడం తో సాగర్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి..

**పీటీసీ - నల్గొండ**

----------------------

**ఎస్సారెస్పీకి వరద**

శ్రీరామసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 28 వేలా247 క్యూసెక్కుల వరద  నీరు వచ్చి చేరుతోంది...ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ఈరోజు ఉదయం 9 గంటల వరకు  1078.80 అడుగులకు  చేరింది. కాకతీయ కాల్వ ద్వారా 3 వేలా 500 క్యూసెక్కులు , వరద కాల్వ ద్వారా 3వేల క్యూసెక్కులు, లక్ష్మి కాల్వ ద్వారా 150 క్యూసెక్కులు, సరస్వతి కాల్వ ద్వారా 800 క్యూసెక్కులు, అలీసాగర్ ఎత్తిపో తల ద్వారా 360, గుత్ప ఎత్తిపోతలు ద్వారా 270 క్యూసెక్కులు, మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు...

**పిటిసీ, మంచిర్యాల జిల్లా**

--------------------

**గువ్వల బాలరాజు**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఈ రోజు భారతీయ జనతా పార్టీలో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సమక్షంలో ఆయన పార్టీలో చేరారు.

**డెస్క్**

-------------------------------

**WEATHER: (H)**

తెలంగాణలో ఇవాళ భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, నాగర్ కర్నూల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని, ఆయా జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశముందని వెల్లడించింది.

**PN**

-------------------------

**De warming day -ఆసిఫాబాద్**

రేపు నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆసిఫాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం తెలిపారు. నులిపురుగుల నివారణ దినోత్సవం పై ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ ఆయన, ......

( ఆసిఫాబాద్ జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం)

**పీటీసీ - ఆసిఫాబాద్**

---------------------

**వాత్సల్య మిషన్ : మహబూబాబాద్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకం ద్వారా ఎంతోమంది పిల్లలకు లబ్ది చేకూరుతోందని, మహబూబాబాద్ జిల్లా బాలల సంరక్షణ అధికారిని నాగవాణి తెలిపారు. ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ ఆమె....

**(Sound Byte)**

**పీటీసీ -మహబూబాబాద్**

---------------

**కిసాన్ సమ్మాన్ నిధి -రాజన్న సిరిసిల్ల:**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తనకు పంట పెట్టుబడిగా ఉపయోగపడుతున్నట్టు, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారు సుంకరి రాజయ్య చెప్పారు. ఆకాశవాణి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ..

**(Sound Byte)**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

--------------

**Senior citizens:**

సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసులు ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు కోరారు.సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం అమలులో భాగంగా తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసుల పర్యవేక్షక వ్యవస్థ రూపుదిద్దుకుందని

తెలిపారు.  పేర్కొన్నారు. ఆఫ్ లైన్ తో పాటు, మీసేవ కేంద్రాలలో సీనియర్ సిటిజన్ కేసుల ఆన్ లైన్ ఫైలింగ్ చేపట్టాలని  కోరారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల**

---------------------

**ఉచిత శిక్షణ- ఆసిఫాబాద్**

తేనెటీగల పెంపకంలో యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఇస్తామని సింగరేణి కాలరీస్, ఇన్చార్జి జనరల్ మేనేజర్ మచ్చగిరి నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి పరిసర ప్రాంతాల నిరుద్యోగులు ,బెల్లంపల్లి ఏరియా పరిసర ప్రాంతం సింగరేణి సేవా సమితి సభ్యులు, స్వశక్తి సంఘాల మహిళలు, నిరుద్యోగ యువతీయువకులు శిక్షణ పొందేందుకు అర్హులని తెలిపారు

**పిటిసి, ఆసిఫాబాద్ జిల్లా**

------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

సిరిసిల్ల దుస్తుల తయారీ పరిశ్రమలో శ్రమించే నేత కార్మికులు, యజమానులుగా చేసే   వర్కర్ టూ ఓనర్ పథకాన్ని  ప్రభుత్వం అమలుచేయాలని, పవర్ లుమ్స్ వర్కర్స్ యూనియన్  రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ ఒక ప్రకటనలో కోరారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

---------------------

**యూత్ కాంగ్రెస్ –పొన్నం**

ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకుపోవడానికి, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలని

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.. నిన్న రాత్రి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మంత్రి పాల్గొన్నారు.

**సిద్దిపేట – పీటీసీ**

-----------------------

**బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే**

ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తుంపల్లి-కోసర మధ్య తెగిన రోడ్డు , దెబ్బతిన్న బ్రిడ్జిని ఎమ్మెల్యే కోవలక్ష్మి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సరస్వతి, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిడ్జి దెబ్బతినడంతో గోండుగూడ, భవాని నగర్, తోపాటు పలు గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోయిందన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనుల ను వెంటనే ప్రారంభించాల్సిందిగా అధికారులను కోరారు.

**PTC - ఆసిఫాబాద్**

-----------------------

**జనగామ జిల్లా**

కేవలం ఒక్క క్లిక్తో ఇందిరమ్మ ఇళ్ల స్టేటస్ ను పరిశీలించవచ్చని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ పథకం కింద లబ్ధిదారులు తమ బిల్లుల స్టేటస్‌ను సులభంగా తెలుసుకోవడానికి కొత్త ఆన్‌లైన్ సదుపాయాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని ఆయన తెలిపారు.

**పీటీసీ – జనగామ**

---------------------

**జగిత్యాల జిల్లా**

జగిత్యాల జిల్లా లోని ధర్మపురి పట్టణ శివారు ప్రాంతంలో నిన్న సాయంత్రం వ్యవసాయ కూలీలకు చిరుత కనిపించడంతో స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ధర్మపురి సర్కిల్ బీట్ అధికారి చిరుత పాదముద్రలను పరిశీలించారు. అవి చిరుత పులి పాదముద్రలే అని నిర్ధారించారు.

**పీటీసీ - జగిత్యాల**

------------------

**PM-HAR GHAR TIRANGA**

హర్ ఘర్ తిరంగా నినాదానికి భారతదేశ మంతటా అద్భుతమైన స్పందన కనిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతోషం వ్యక్తం చేశారు. దేశ ప్రజలను ఏకం చేసి దేశభక్తి స్ఫూర్తిని, త్రివర్ణ పతాకం పట్ల అచెంచలమైన గౌరవాన్ని చూపిస్తోందని నరేంద్ర మోదీ ఒక సామాజిక మాధ్యమ పోస్టులో అన్నారు.

**NSD**

------------------------